తేదీ: జనవరి 23, 2014

# బీజేపి అధ్యక్షులు, శ్రీ రాజ్నాథ్ సింగ్ గారు నేతాజీ సుభాష్ చంద్ర బోసు గారి జన్మదినం సందర్భంగా ఫేస్ బుక్ లో చేర్చిన వివరాలు

“భారత దేశ స్వాతంత్ర్య సమర యోధులలో అత్యున్నతమైన వారిలో ఒకరైన నేతాజీ సుభాష్ చంద్ర బోసుకు శ్రద్ధాంజలి ఘటించడానికి ఆయన జన్మస్థానం అయిన కటక్ లోని ఒడియా బజారుకు ఈ రోజు వెళ్లాను.

నేతాజీ గారి మరణం మనందరికీ ఇంకా మర్మంగానే మిగిలిఉన్నది. నేతాజీ గారు ఎలా, ఎటువంటి పరిస్తితులో మరణించారు అని తెలుసుకోవడానికి దేశం మొత్తం ఎదురు చూస్తున్నది.

ఆయన మరణం వెనుక ఉన్న మర్మాన్ని కేంద్ర ప్రభుత్వం బయట పెట్టి, నిజానిజాలను ప్రజలు తెలుసుకోగలిగెట్టు చేయాలి.